VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.,L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 09-11-2023 సంపుటి: 06 సంచిక: 66 పేజీలు: 8 వెల: రూ 3-00

## 15న విజయవాడలో జరుగు ప్రజా రక్షణ బేరిమహాధర్నాను జయప్రదం చేయండి



కౌతాళం నవంబర్ 08 ( విభారె న్యూస్ ) కౌతాళం మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయము నందు చలో విజయవాడ ప్రజారక్షణభేరి గోడపత్రికలను విడుదల చేయడం అయినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకే వెంకటేశులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో కరువు చాలా విపరీతంగా ఏర్పడినది ముఖ్య మంత్రి గారు చాలా తేలికగా తీసుకుని కరువు అంతా పెద్దగా లేదు మామూలుగా ఉన్నది అని నిన్న పుట్టపర్తి లో మాట్లాడడం ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఈ రకంగా మాట్లాడడం సరి అయినది కాదని వారు అన్నారు .రాష్ట్రంలో 26 వేల లక్షల ఎకరాలు భూమి విత్తనం వేయకుండా బీడు గానే ఉన్నది. ఇది మేము చెప్పడం కాదు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి ,కనుక కరవుమండలాలు ఏర్పడిన మండలాలకు కరువు సహాయ చర్యలు చేపట్టాలి. ఈ సంవత్సరం ముందు వర్షాలు మంచిగా పడిన రైతులందరూ పత్తి ,వేరుశనగ ఆముదము, కొ ఱ్ర ,సద్దా, కంది, మిరప ,తదితర పంటలు వర్షాధారంపై రైతులు వేసినారు వర్షాలు ఈ సంవత్సరం ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో వర్షాలు రాలేదు. రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయినాయి రైతులు పెట్టుబడి పెట్టి అప్పుల పాలై దిగుబడి రాక ఇతర ప్రాంతాలకు వలసలు పోయే పరిస్థితి ఏర్పడినది. కనుక పత్తి వేసిన రైతులకు 50 వేల రూపాయలు, మిరుపేసిన రైతులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని వాళ్లు అన్నారు. వలసలు, కరువు , ఉపాధి పనులు, ప్రత్యేక హోదా , విభజన హామీలు, రైతులకు గిట్టుబాటు ధరలు,సాగునీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఈనెల 15వ తారీఖున విజయవాడలో ప్రజారక్షణ బేరి బహిరంగ సభ జరుగుతుంది అందరూ కార్యకర్తలు విజయవాడ తరలి రావాలని పిలుపు ఇవ్వడం అయినదిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేష్, రామలింగా, వీరేష్ ,ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, వెంకన్న ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు....

## పట్టణంలో ఎస్ఎఫ్ఐ- డివైఎఫ్ఐ విద్యాసంస్థల బంద్ విజయవంతం







విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 8 కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, పాఠశాలల బంద్ పట్టణంలో విజయవంతంగా జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇర్ఫాన్ బేగం,మండల అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, జె.అశోక్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు హబీబ్ భాషా, నక్కి హరి తెలిపారు బుధవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పట్టణంలోని విద్యాసంస్థలను బంద్ నిర్వహించి విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇర్ఫాన్ బేగం,మండల అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా,జె.అశోక్ ,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు హబీబ్ భాష,నక్కి హరి మాట్లాడుతూవిశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ అనేక పోరాటాల ద్వారా 32 మంది విద్యార్థులు,యువకులు ప్రాణ త్యాగాలతో ఏర్పడినటు వంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లాభాలు వస్తున్న ప్రైవేటీకరణ చేయాలని కుట్ర చేస్తున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడాలని కార్మికులు, ప్రజా సంఘాలు అనేక రూపాలలో ఉద్యమాలు నిర్వహిస్తా ఉన్నాం. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలు నేటికీ 1000 రోజులు అయిన సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు విద్యార్థులు,యువ కులను ఉద్యమాలలో భాగస్వామ్యం చేసేందుకు ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ దోహదపడుతుందని వారు తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని, ఇంకెంతకాలం విద్యార్థుల జీవితాలను చీకటి రోజుల్లోకి నెట్టు వేస్తారని వారు ప్రశ్నించారుకడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దంకు పైగా ఉద్యమాలు జరుగుతున్న, కేంద్ర ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యయన్నారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్తాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు ,నిర్మాణం పూర్తి చేస్తామని హామిలు మాత్రం ఇస్తూ వస్తున్నాయని,అన్ని గాలి మీద నీటి బుడగలే సీమ ప్రాంత ప్రజలను ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేస్తున్న పాలక ప్రభుత్వాల ప్రతినిధులు మాత్రం వ్యక్తిగత రాజకీయ స్వార్థాలలో మేడలు కడుతున్నారు సీమలో డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఏంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళుతున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే నీళ్లలేక,వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమా వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాది దొరుకుతుందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ కి తలమాణికంగా వున్నా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర సిద్ధపండిదని,అయితే ఛత్తిస్ ఘడ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని కేంద్ర బిజెపి నాయకత్వం అక్కడ దొరికే ఇనుప ఖనిజం తో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగం లో నిర్మిస్తామని ఎన్నికల వేల హామీలు ఇచ్చిందన్నారు. కాబట్టి ఇదంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయాలా కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం విశాఖ ఉక్కును బలి చేస్తున్నారని దీని తిప్పి కొట్టెందుకు ప్రతి విద్యార్థి విద్యాసంస్థలను ఉద్యమ నిలయాలుగా మార్చాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ వంకర బుద్ధిని మానుకొని శాఖ ఉక్కు ప్రైవేటీకరణను రద్దుచేసి తక్షణమే కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని లేనియెడల భవిష్యత్తులో కలిసి వచ్చే విద్యార్థి యువజన ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్, సురేష్, జితేంద్ర, మనోహార్, రాజేంద్ర, తిమేంద్ర ,విజయ్, డివైఎఫ్ఐ మండల నాయకులు రామలింగం ,పవన్, రాజశేఖర్, గోపాల్ ,మహేంద్ర, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా జి.సృజన



కర్నూలు, నవంబర్ 08:- నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కి సంబంధించి తుగ్గలి, ఆలూరు, ఆదోని, పెద్దకడుబూరు, ఆదోని అర్బన్ మండలాలలో గ్రౌండింగ్ శాతంలో 10 రోజుల నుండి ఎలాంటి పురోగతి లేదన్నారు...సిమెంట్, స్టీల్ కు ఇబ్బంది లేనప్పటికీ ఎందుకు గ్రౌండింగ్ శాతంలో పురోగతి లేదని కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. వచ్చే సోమవారం నాటికి గ్రౌండింగ్ శాతంలో కచ్చితంగా పురోగతి కనిపించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. సోక్ పిట్స్ కి సంబంధించి ఓర్వకల్ మండలంలో శాంక్షన్స్ ఎక్కువగా ఉన్నపటికీ గ్రౌండింగ్ శాతం మాత్రం తక్కువగా ఉందని పేర్కొన్నారు. గత 10 రోజుల నుండి తక్కువ గ్రౌండింగ్ చేసిన గూడూరు, కర్నూలు, కోసిగి, మద్దికెర, కోడుమూరు మండలాలు గ్రౌండింగ్ శాతంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఏవై లబ్దిదారుల అవార్డ్స్ కు సంబంధించి ఒక్క కోడుమూరు మండలంలో ఫొటోస్, వీడియో తీసి అప్లోడ్ చేయకపోవడంతో రాష్ట్రంలో కర్నూలు జిల్లా శాతం తక్కువగా నమోదు అయిందన్నారు..హౌసింగ్ కి సంబంధించిన ప్రతి ఒక అంశంలో కోడుమూరు మండలం వెనుకబాటులో ఉందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..సచివాలయాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు ఎక్కువ ఉన్నప్పటికీ కోసిగి మండలంలోని సాతనూరు సచివాలయం వారం రోజుల నుండి జీరో పురోగతి ఉందని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇందుకు బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. 10 కంటే ఎక్కువ ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యాలు ఉన్న ప్రతి సచివాలయం వారం రోజులలోపు కచ్చితంగా పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు ..నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేసిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన స్వాధీనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని, పత్తికొండ, కృష్ణగిరి, తుగ్గలి, కర్నూలు, కల్లూరు, గూడూరు,సి. బెళగల్, కౌతాళం మండలాలు పూర్తి చేసిన భవనాలను స్వాధీనం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కన్సిస్టెంట్ రిథమ్ కు సంబంధించి పాఠశాల తనిఖీల్లో మరింత పురోగతిని సాధించాలన్నారు. తనిఖీల్లో గుర్తించి హెడ్మాస్టర్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. చిప్పగిరి, హోళగుంద మండలాల్లో అంగన్వాడీ తనిఖీలు తక్కువగా చేశారన్నారు. ఆరోగ్య శ్రీ యాప్ ఇన్స్టాల్ చేయడంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాల్లో ఎందుకు వలసలు జరుగుతున్నాయి అనే అంశంపై ప్రొఫార్మా రూపొందించడం జరిగిందన్నారు..ఈ ప్రొఫార్మా ప్రకారం పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ టీమ్ లు గా ఏర్పడి సర్వే చేసి వివరాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.. కూలీలకు ఉపాధి కల్పించడంలో కల్లూరు, కోడుమూరు, పత్తికొండ, కృష్ణగిరి, దేవనకొండ, వెల్దుర్తి, ఆస్పరి మండలాలు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం లేదని, ఈ మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవెల్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను పూర్తి చేయలని, చెప్పడం జరిగిందని, అయితే ఇంకా ఆదోని, కౌతాళం, పెద్దకడుబూరు మండలాలు పూర్తి చేయలేదని, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను అదేశించారు. ఆడుదాం ఆంధ్ర కి సంబంధించి సెలెక్ట్ చేసిన గ్రౌండ్ వివరాలు, ఫోటోలు సెట్కూరు సిఈఓకు పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు విక్రయించరాదు..

- విక్రయించిన వారిపై కఠిన చర్యలు..
- జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్.




కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 08 విభారె న్యూస్. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు,జాగ్రత్తలు పాటించాలి. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా,నిల్వ ఉంచినా డయల్ 100 గాని,స్థానిక పోలీసు స్టేషన్ లో గాని సమాచారం అందించాలి. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదాలకు తావులేకుండా,సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు,ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసు వారి నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ తెలిపారు

# సంపాదకీయం

గురువారం 09-11-2023

## సమ్మతిని అతిగా అన్వయించుకోవద్దు....

కేరళలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రభుత్వానికి, గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌కు మధ్య వివాదం పరాకాష్ఠకు చేరింది. కేంద్రం కక్ష సాధింపు సాధనాలుగా గవర్నర్ల దుర్వినియోగపడుతున్నారు. గవర్నర్ సమ్మతి మేరకే రాష్ట్ర ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయి అని రాజ్యాంగంలో వున్న వాక్యాన్ని ఈ రాష్ట్రాల గవర్నర్లు అతిగా అన్వయించుకొంటున్నారు. ఈ సమ్మతి అనేది శాసన సభల్లో సంఖ్యాధిక్యత కలిగిన ప్రభుత్వాల విషయంలో అప్రమేయంగా పని చేయవలసి వుంటుంది. సుప్రీంకోర్టు చేసిన ఒక వ్యాఖ్య గవర్నర్లకు స్పష్టంగా దిశానిర్దేశం చేస్తున్నది. శాసన సభలో ఆమోదించి పంపిన బిల్లులపై న్యాయస్థానాలు జోక్యం చేసుకొనేంత వరకు గవర్నర్లు నిర్ణయం తీసుకోకపోడం అలవాటైపోయిందంటూ అత్యున్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.'ఇది చాలా తీవ్రమైన సమస్య, దీనిని కూలంకషంగా పరిశీలించాలి. గవర్నర్లు తమ పని తాము చేసేటట్టు చూడడానికి సుప్రీంకోర్టును ఆశ్రయించవలసిన పరిస్థితి ఎందుకు తలెత్తాలి? రాజ్యాంగం అవతరించినప్పటి నుంచి మనది ప్రజాస్వామ్య దేశం. ఇటువంటి సమస్యలను గవర్నర్లు, ముఖ్యమంత్రులు కలిసి పరిష్కరించుకోవాలి. రాజ్యాంగం ఎటువంటి ఆటంకాలు లేకుండా అమలయ్యేటట్టు చూస్తాము' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారంటే ఇక ముందు ఏ రాష్ట్ర గవర్నరూ జావ్యందారీ వ్యూహాలను ప్రయోగించరాదని ఆయన అనుమానాతీతంగా చెప్పారు.పంజాబ్ ప్రభుత్వం అక్కడి గవర్నర్ బన్వరీ లాల్ పురోహిత్ వైఖరిని సవాలు చేస్తూ దాఖలు చేసుకొన్న పిటిషన్‌పై విచారణలో ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే గవర్నర్ల బరి తెగింపు ఈ స్థాయికి చేరుకొన్నదని చెప్పక తప్పదు. తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల గవర్నర్లు కూడా అక్కడి శాసన సభల ఆమోదంతో తమకు చేరిన బిల్లులపై నిర్ణయాలు తీసుకోకుండా వాటిని నిరవధికంగా తమ వద్ద వుంచుకొన్న సందర్భాలున్నాయి. అప్పుడు కూడా ఆ ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. పంజాబ్‌లో ఆర్థిక బాధ్యత, పన్ను చట్టాల సవరణ అంశాలకు సంబంధించినవి సహా అనేక కీలక బిల్లులను గవర్నర్ ఎప్పటికీ తేల్చకుండా తన వద్ద వుంచుకొన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ప్రశ్నలు లేవనెత్తుతూ బిల్లులను తిప్పి పంపడం వరకే గవర్నర్లు చేయవలసిన పని. మంత్రి వర్గాలు వాటిని తిరిగి ఆమోదం కోసం పంపితే గవర్నర్లు కాదనడానికి వీలు లేదు. ఎందుకంటే ప్రజలెన్నుకొన్న శాసన సభలో మెజారిటీ అనుభవిస్తున్న ప్రభుత్వం అదే సభ ఆమోదం పొంది పంపే బిల్లులు శిలాశాసనాల వంటివి.వాటిని అడ్డుకొనే స్వేచ్ఛ కేంద్ర ప్రభుత్వం నియమించే గవర్నర్లకు ఎంత మాత్రం లేదు. కేరళ ప్రభుత్వానికి, గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌కు అనేక అంశాల మీద అసఖ్యత, వైరుధ్యం నెలకొని వున్నాయి. కెఎన్ బాలగోపాల్ అనే మంత్రి తన సమ్మతిని కోల్పోయాడని చెబుతూ ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని గవర్నర్ 2022 అక్టోబర్ 25న ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ రాశారు. కేరళ విశ్వవిదాలయాల తీరుపై గవర్నర్ తరచూ విమర్శించడాన్ని ప్రస్తావిస్తూ కొంత మంది ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లోని పద్ధతులకు అలవాటుపడిపోయి కేరళ యూనివర్శిటీల ప్రజాస్వామ్య ప్రవర్తనను అర్థం చేసుకోలేకపోతున్నారని మంత్రి బాలగోపాల్ వ్యాఖ్యానించినందుకు ఆయనను మంత్రి వర్గం నుంచి తొలగించాలని గవర్నర్ సిఫారసు చేశారు. దానిని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖాతరు చేయలేదు. 2020లో విజయన్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగంలోని పౌరసత్వ చట్ట సవరణకు సంబంధించిన భాగాన్ని శాసన సభలో చదవకుండా వదిలిపెట్టడం ద్వారా గవర్నర్ వివాదాస్పదుడయ్యారు. విజయన్ ప్రభుత్వం పౌరసత్వ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శాసన సభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ ప్రభుత్వం శాసన సభలో ఆమోదింపజేసి పంపిన 8 లేక 9 బిల్లులను గవర్నర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా తన వద్ద వుంచుకొన్నారు. వీటిలో 3 బిల్లులు రెండేళ్ళకు పైగా ఆయన వద్ద పెండింగ్‌లో వున్నాయి. విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లులు, కేరళ సహకార సంఘాల సవరణ బిల్లు, లోకాయుక్త సవరణ బిల్లు, ప్రజారోగ్య సవరణ బిల్లు వంటివి కేరళ రాజ్‌భవన్‌లో గుర్రు నిద్ర తీస్తున్నాయి. కొన్ని బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకొన్నారని వివరమైన సమాచారాన్ని ఈ వారాంతానికి తెలియజేస్తానని పంజాబ్ కేసులో సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు విన్నవించుకొన్నట్టు తెలుస్తున్నది. గవర్నర్లపై ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇటువంటి హామీయే రావడం ఆ తర్వాత గవర్నర్లలో చలనం కలగడం జరుగుతున్నది. ఇదంతా ప్రజాప్రభుత్వాల పనిని అడ్డుకోడానికి, అనవసరమైన కాలయాపనకు దారి తీసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది.

# స్త్రీ నిధి ..అబలకు శక్తి

- ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

- 2.06 కోట్ల మెగా చెక్కు పంపిణీ



కోసిగి, నవంబర్ 08 (విభారె న్యూస్) ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి స్త్రీనిధి అబలకు శక్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రము కోసిగిలోని స్త్రీ శక్తి భవనం నందు స్త్రీ నిధి ఏజియం దయాసాగర్, ఏపియం సత్యమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనచైతన్య మండల మహిళా సమాఖ్య వారి సమన్వయంతో పొదుపు సంఘాల వారికి స్త్రీనిధి ఋణాల మెగా చెక్కు పంపిణీ కార్యక్రమంకు మండల ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ పొదుపు సంఘాల బలోపేతానికి స్త్రీ నిధి ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందివ్వడం జరుగుతుందని,స్వల్ప కాలిక,మైక్రో,టైనీ అను మూడు పద్ధతుల్లో పదివేల రూపాయలు నుంచి లక్ష రూపాయిలు వరకు బయోమెట్రిక్ విధానం ద్వారా వ్యక్తిగత రుణం పొందవచ్చని, ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని,తాము తీసుకున్న డబ్బులకు బకాయిలు పడకుండా మళ్ళీ చెల్లిస్తే మరింతగా ఎక్కువగా రుణాలు స్త్రీ నిధి ద్వారా అందివ్వడం జరుగుతుందని,స్త్రీ నిధి ద్వారా మండలంకు 4కోట్ల 50లక్షలు రూపాయలు నిర్దేశించగా,ఇప్పటికే మండలంలోని 13 సంఘాలలోని 78 పొదుపు సంఘాలకు చెందిన 400మందికి 2కోట్ల 6లక్షల రూపాయలు జామ కావడం జరిగిందని,ఆ డబ్బులను మండలంలోని పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగ పరుచుకొని మరింతగా శక్తివంతురాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆనంతరం ఎమ్మెల్యే 2.06 కోట్ల మెగాచెక్కును సభ్యులకు అందజేశారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు తమ వేతనాలను పెంచాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ సాత్విక్,ఏరియా కోఆర్డినేటర్ జనార్దన్,యంపీపీ ఈరన్న,నాడిగేని నరసింహులు, సర్పంచ్ కుమారి అయ్యమ్మ, బెట్టనగౌడ్,శ్రీనివాసరెడ్డి,మహంతేష్ స్వామి,యన్ నాగరాజు,మంగమ్మ, మాణిక్యరాజు,బుళ్ళి నరసింహులు, హోళగుంద కోసిగయ్య,వెలుగు సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు వాట్సప్ ద్వారా పంపిన స్వీకరిస్తాం.. ఆర్టీసీ డిఎం



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 8 డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ సోమవారం విలేకరి రజాక్ వలి పై దురుసు ప్రవర్తన, అనవసరమైన మాటజాలం, అమర్యాద ప్రదర్శించిన కండక్టర్ పై ఫిర్యాదు వచ్చిందని, ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, ఈ మధ్యకాలంలో మా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు తగిన విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే కొంతమంది ప్రయాణికులు కూడా డ్రైవర్లు, కండక్టర్లపై వారిని డ్యూటీలో ఉన్నప్పుడు దురుసుగా, దౌర్జన్యంగా ప్రవర్తించి, ప్రయాణికులే మా డ్రైవర్లు కండక్టర్ల మీద మళ్లీ ఫిర్యాదు చేస్తున్నారు. అది కూడా విచారణ చేసి అలాంటి ప్రయాణికుల మీద కండక్టర్లు, డ్రైవర్ల మీద ఎవరైతే ఘర్షణకు పాల్పడి దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారో అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని, ప్రయాణికులు పట్ల ఎవరైనా మా సిబ్బంది డ్రైవర్ గాని, కండక్టర్ గాని దురుసు ప్రవర్తన, దుర్భాషలాడడం, దాడులు చేయడం వంటివి జరిగితే,0866 2570005 ఈ ఫోన్ నెంబరు విజయవాడ సెంట్రల్ కంప్లైంట్ చేసే నెంబర్, అలాగే డోన్ డిపో మేనేజర్ 9959225795 ఈ ఫోన్ నెంబర్ కు కూడా ప్రయాణికులు ఫిర్యాదు చేయవచ్చు అని విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. సోమవారం విలేకరి రజాక్ వలి పై జరిగిన ఘటనపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారని విలేకరులు ప్రశ్నించగా, డోన్ డిపోకు చెందిన ఏపీ 21 జెడ్ 0511 డ్రైవర్, కండక్టర్ పై ఫిర్యాదు వచ్చింది ఈ ఫిర్యాదును మా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కి ఎంక్వయిరీ కి ఇచ్చామనీ, ఎంక్వయిరీలో తేలిన విషయాన్ని బట్టి ఈ యొక్క బస్సు డ్రైవర్, కండక్టర్ పై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, ఆయన తెలియజేశారు. ఎన్ని రోజుల్లో ఈ విచారణ పూర్తవుతుందని విలేకరులు ప్రశ్నించగా, వీలైనంత త్వరలో ఈ విచారణ పూర్తి చేస్తామని వారు బదులు ఇచ్చారు. అలాగే కంప్లైంట్ అన్నది లెటర్లో రాసి ఇవ్వాలా లేక వాట్సాప్ లో పెడితే చాలా అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన సమాధానంగా, కంప్లైంట్ రాసి కూడా ఇవ్వచ్చు, లేకపోతే డోన్ డిపో డిఎం ఫోన్ నెంబర్ కి 9959225795 వాట్సాప్ లో కూడా కంప్లైంట్ చేయవచ్చని దానిని కూడా మేము కంప్లైంట్ గా తీసుకుంటామని, అలాగే ప్రయాణికులకు మా ఆర్టీసీ సిబ్బంది తరుపున ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటామని, ఏవైనా సమస్యలు వస్తే విలేకరులు మీ ద్వారా మా దృష్టికి తెండి దానిని మేము పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

## విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 8 బుధవారం విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక శ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరిష్కార వేదికలో ఐదు వినతి పత్రాలు అందినట్లువారు తెలిపారు . దీనికి సంబంధించిన అధికారులను వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు, ఆంజనేయ కుమార్, గాయం ఈశ్వరమ్మ, తోపాటు డి. ఈ. ఈ. లు రమణ రావు, మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, ఏ. ఈ లు రమాదేవి, నాగేశ్వర రెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు, రాఘవేంద్ర ప్రసాద్, గర్జప్ప, వినయ్ కుమార్, ఏ.ఏ.ఓ లు రియాజ్,శ్రీనివాసులు లతోపాటు విద్యుత్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- నవంబర్ 8 డోన్ పట్టణంలో 2వ వార్డు నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవమ్మ మరియు మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలోబూత్ ఇంచార్జులు చికెన్ రాజు, ఫోటో స్టూడియో శ్రీను, శివ. పాల్గొన్నారు అలాగేఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే పెద్ద నాగిరెడ్డి , జిల్లా రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు ,జిల్లా తెలుగుయువత కమిటీ నాయకులు శంకర్ , నియోజకవర్గ టిడిపి తెలుగుయువత కమిటీ నాయకులు ఎర్రిస్వామి గౌడ్, రామాంజినేయులు,మల్లిఖార్జున తదితరులుపాల్గొన్నారు...

## సత్వర పరిష్కార వేదిక..గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం..



కోసిగి, నవంబర్ 08(విభారె న్యూస్) ప్రతి గడపలోని సమస్యల పరిష్కార వేదికే సియం జగనన్న ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం కోసిగి మండల జేసియస్ ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డితో కలిసి కోసిగి 4వ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అద్వరంలో 2వ రోజు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ప్రతి గడపలో సమస్యలను వింటూ అధికారులతో వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, యంపీటీసిలు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు,వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కోసిగి, నవంబర్ 08(విభారె న్యూస్) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయంకు 40 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులను గ్రామాభివృద్ధికి వెచ్చిడం జరుగుతుందని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. కోసిగి మండలం జంపాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను మండల ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి పరిశీలించారు ఈకార్యక్రమంలో యస్ఐ సతీష్ కుమార్,కాంట్రాక్టు బసిరెడ్డి,సర్పంచ్ అరోన్, ఉపసర్పంచ్ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బస్ సర్వీసులు ప్రారంభం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- నవంబర్ 8 బుధవారం ఉదయం 10:30 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్యాపిలి నుండి నంద్యాలకు మరియు ప్యాపిలి నుండి కూకట్ పల్లి లకు నూతన బస్ సర్వీసులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్ ఎం శ్రీనివాసులు డోన్ డిపో మేనేజర్, జేఏసీ నాయకులు కార్మికులు. వైయస్సార్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# ఈవీఎంల ప్రథమ స్థాయి పరిశీలన ఘట్టం పూర్తి

----జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తయిందని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఈవీఎంల భద్రత గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన చివరి ఘట్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్లకు సంబంధించి కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవెన్యూ, ఇతర సిబ్బంది నిర్వహించిన ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందన్నారు. ఇందులో పార్లమెంటుకు సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్లు, 2509 బ్యాలెట్ యూనిట్లు, 2452 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 1924 కంట్రోల్ యూనిట్లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఒక్కొక్క ఈవీఎంలో 1200 ఓట్లు వేసే మిషన్లు 80, వెయ్యి ఓట్లు వేసే మిషన్లు 80, ఐదు వందల ఓట్లు వేసే 60 మిషన్లలో మాక్ పోల్ వేసే ప్రక్రియ కూడ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. గత నెల 16వ తేదీ ప్రారంభమైన ఈ వీఎంల మొదటి దఫా పరిశీలన ఘట్టం నేటితో ముగిసిందన్నారు. గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎంల నిఘా నిమిత్తం సెక్యూరిటీ గార్డ్స్ కొరకు నిర్మిస్తున్న షెల్టర్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుపట్టికను కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో వైఎస్సార్సీపీ పార్టీ తరఫున శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సాయిరాం రెడ్డి, ఎన్ఎండీ ఆరిఫ్, తెలుగుదేశం పార్టీ తరఫున రామలింగారెడ్డి, నరేంద్ర కుమార్ రెడ్డి, ఏఏపి పార్టీ తరఫున ప్రదీప్, హరిశంకర్, సిపిఎం తదితర పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, నోడల్ అధికారి సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చీకటి జీవోను నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- చీకటి జీవోను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై. యన్ రెడ్డి. ఏరువ రామచంద్రారెడ్డి విమర్శించారు. వారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16 న నంద్యాలలో జరిగే రాయలసీమ హక్కుల దినోత్సవ సభ సందర్భంగా సమితి కార్యవర్గ సభ్యులు కరపత్రాలను సమితి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ ఏ.జి.యమ్. శివనాగిరెడ్డి, మహమ్మద్ పర్వేజ్, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, షణ్ముఖరావు, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, సౌదాగర్ ఖాసీం మియా, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.



# వాస్తవాలు అవాస్తవాలు తేల్చడానికి మేము సిద్ధంగా ఉన్నామని బి ఆనంద్ రాజ్.బొగ్గుల తిక్కన్న

పెద్దకడబూరు నవంబర్ 08 ( విభారే న్యూస్ )పెద్దకడబూరు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి జ్యోతి నిన్నటి దినమున మాట్లాడిన మాటలను ఖనీడిస్తూ వాస్తవాలు అవాస్తవాలు తేల్చడానికి మేము సిద్ధంగా ఉన్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి ఆనంద్ రాజ్ ఫోరం ఫర్ ఆర్టిఐజిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్నతెలిపారు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ఆశ వర్కర్ వృత్తి చేస్తున్న జానికమ్మను అకారణంగా తొలగించినందున ఆమె మా దృష్టికి తెచ్చినందున మేము డాక్టర్ శాంతి జ్యోతి మేడం ని ఎందుకు తొలగించాలని అడగడానికి వెళ్లి ఉంటే ఆమె మొదటిసారిగా విధుల్లోకి తీసుకుంటానని రెండోసారి కూడా వీధిలోకి తీసుకుంటానని తెలపడం రెండుసార్లు తెలిపి తిరిగి ఎందుకు వీధిలోకి తీసుకోలేదని అడగడానికి వెళ్లినవామాపైనే మారుమాట్లాడకుండా కేసులు పెట్టడానికి ప్రయత్నం డాక్టర్ శాంతి జ్యోతి గారే ప్రయత్నం చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసిందని వారు ఆరోపించారు.



వాస్తవాలు తెలుసుకోవడానికి వెళ్లిన మమ్ములను కేర్ చేయకుండా తన అహంకారాన్ని దూరంతో పోలీసులకు ఫోన్ చేసి రప్పించి మాపైన కేసు చేయమని ఆదేశించిందని మేము తెలుపుతున్నాం అసలు జానికి అమ్మ అనే వ్యక్తి 16 సంవత్సరాలుగా ఆశ వర్కారుగా కొనసాగుతుందని ఆమె ఎక్కడ కూడా లింగ నిర్ధారణ పరీక్షలు చేయించలేదని ఈ రోజుల్లో లింగ నిర్ధారణ చేసే డాక్టర్లు ఎవరూ లేరని అలా చేస్తే గవర్నమెంట్ ప్రభుత్వ అధికారులు కఠిన చర్ల వారిపై తీసుకొని వారి డాక్టర్ని రద్దు చేస్తారని ఈ విషయం శాంతి జ్యోతి మేడం తెలుసుకోవాలని తెలుపుచున్నాం ఈమె సక్రమంగా విధులు నిర్వర్తించకుండా ప్రశ్నించే వారిపై కేసులు పెట్టే నీచ సంస్కృతికి అలవాడిందని ఈమె గురించి జిల్లాలో ఏ అధికారి అడిగిన తెలుపుతారని తెలుపుతున్నాం. మేము మేడంని బ్లాక్ మెయిల్ మెయిల్ చేసిందని తెలుపుచున్నాం పెద్దకడబూరు. మండల ప్రజలందరికీ తెలుసు అని పి హెచ్ సి లో ఎవరు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారు ఎవరు సిబ్బందిని వేధింపులు గురిచేస్తున్నారు ఎవరు సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు సిబ్బంది చేత నిరూపించడానికి మేము సైతం నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలుపుచున్నాం. కారణం లేకుండా పరువు నష్టం వేస్తామనడం అధికారికి తగదని మీరు నీతి నిజాయితీగా పనిచేసేటప్పుడు అందరికీ క్లుప్తంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని తెలుపుచున్నాము ఇప్పటికైనా ఆశ వర్కర్ జానకి అమ్మని విధుల్లోకి తీసుకోవాలని భవిష్యత్తులో కచ్చితంగా న్యాయ పోరాటం చేస్తామని వెల్లడిస్తున్నాం

# వీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం ఆస్తులను కాపాడండి

తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోండి

వీర బ్రహ్మాం మఠం ఐదవ పీఠాధిపతి అశోక్ కుమార్





ఆళ్ళగడ్డ ప్రతినిధి నవంబర్ 08 విభారె న్యూస్:- మా పూర్వీకుల నుంచి సంక్రమించినవీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం ఆస్తులను కాపాడి. తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించి ఉన్నత న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్యపల్లె కడప జిల్లా కాలజ్ఞాన పీఠం మఠం మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలనిఆలమూరువీరబ్రహ్మాం ఆయుర్వేద ప్రస్తుత ఐదవ పీఠాధిపతి మఠం అశోక్ కుమార్ యూరప్ జగదేవ్ స్వామి ఉన్నతాధికారులను కోరారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా పూర్వీకులనుండి సంక్రమించిన భూములు రుద్రవరం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో సర్వేనెంబర్ 316. ఖాతా నెంబర్ 59 9నందు నాలుగు ఎకరాల 57 సెంట్లు భూమి మఠం అశోక్ కుమార్ పేరుతో పట్టాదారు పాస్ బుక్కులు రికార్డులు కలిగి ఉన్నామన్నారు. అయితే మాకు సంబంధించిన భూములను శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్య పల్లె కడప జిల్లా కాలజ్ఞాన పీఠం మేనేజ్మెంట్ వారు మా పూర్వీకులు నుండి మాకు సంక్రమించిన భూములను కాజేయాలనె దుర్బుద్ధితో కమిషనర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అనే పేరుతో నకిలీ పట్టాదారు పాస్ బుక్ సృష్టించి న్యాయస్థానాలో సమర్పించి కోర్టులను తప్పుదోవ పట్టించారు. అంతేకాకుండా 14 14 అడంగల్ పసిలిలో అనుభవంలో ఉన్నట్టు తప్పుడు రికార్డులను కోర్టుకు ఇచ్చారన్నారు. ఈ విషయమై రుద్రవరం మండల తాసిల్దార్ ను ఆర్ టి ఐ యాక్ట్ వాస్తవాలను తెలియ తెలియజేయాలని కోరామన్నారు. సదరు తాసిల్దార్ సర్వేనెంబర్ 316 భూములకు సంబంధించిన పాస్ పుస్తకములు రెవిన్యూ రికార్డులలో మఠంఅశోక్ కుమార్ మఠంప్రవీణ్ కుమార్ ర్లకు ఇచ్చి ఉన్నామని రాతపూర్వకంగా ఇచ్చారన్నారు. కమిషనర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ పేరుతో ఎలాంటి పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయలేదని వారు తెలిపారన్నారు. 2003 సంవత్సరం పసిలి రికార్డులో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్యపల్లె వారు అనుభవంలో ఉన్నట్లు పస్లీలు తాము ఇవ్వలేదు ఇవి తప్పుడు రికార్డులు అని తాసిల్దార్ రాతపూర్వకంగా తెలిపార న్నారు. తప్పుడు పట్టాదారు పట్టాదారు పాసుపుస్తకాలుసృష్టించిన కాలజ్ఞానం మటం మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకొని మా ఆస్తులను కాపాడాలని వారు ఉన్నత అధికారులకు విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు వీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం భక్తులు తదితరులు ఉన్నారు

# విద్య వైద్యానికి పెద్ద పీట

----నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- గోసుపాడు మండలం యాల్లూరు గ్రామంలో 170 వరోజు ప్రారంభమైన గడపగడప కార్యక్రమం పాల్గొన్న నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముందుగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డికి గ్రామ వైసిపి నాయకులు మహిళలు ఘన స్వాగతం పలికారు లబ్ధిదారులతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలను గడపగడపకు తిరుగుతూ వివరించారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే వైఎస్ఆర్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తూ ఎవరు చేయలేని విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ



పాఠశాలలను నాడు నేడు కార్యక్రమం ద్వారా రూపొందించారని అలాగే ప్రభుత్వ ఆస్పటల్ కూడా ప్రైవేట్ హాస్పిటలకు దీటుగా ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, యాల్లూరు సొసైటీ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బెక్కెం నాగేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పి పి జనార్దన్ రెడ్డి, అడ్వకేట్ మాధవరెడ్డి ,గ్రామ సర్పంచ్ గడ్డం రత్నమ్మ ,ఎంపీటీసీ లు భూరం భారతి, జజ్జరి కళ్యాణి బెక్కెం రామచంద్రారెడ్డి బెక్కెం రామేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,కైప శివరామిరెడ్డి ,మరియు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# యువ రైతు ఆత్మహత్య

--- రైతు కుటుంబానికి 25 లక్షల పరిహారం ఇవ్వాలి

సీపీఐ నాయకుల డిమాండ్



--- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- నంద్యాల జిల్లాలో వర్షా భావం సరిగ్గా లేకపోవడం వల్ల రైతులు అప్పులు తెచ్చి వేసుకున్న పంట దిగుబడి రాకపోవడంతో ప్రభుత్వం కూడా సరిగా పట్టించుకోకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సీపీఐ జిల్లా నాయకులు . బుధవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ .నంద్యాలజిల్లా లో ఆత్మహత్యకు పాల్పడిన యువరైతు కోడి లక్ష్మీనారాయణ ప్రభుత్వ ఆసుపత్రి మార్చరిలో ఉన్న మృతదేహాన్ని నంద్యాల జిల్లా ప్రతినిధి బృందం సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్. ధనుంజయుడు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు మాట్లాడుతూ. నంద్యాల జిల్లాలో వర్షాభావం సరిగా లేనందువల్ల వేల ఎకరాలు పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది . నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకుండా కేవలం 6 మండలాలను ప్రకటించడం దుర్మార్గమని. వెంటనే రాష్ట్ర ప్రభుత్వము నంద్యాల జిల్లాను కరువుజిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని. అప్పుల పాలైన రైతులను ఆదుకునే విధంగా చూడాలని ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆదుకునే విధంగా 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు.

## నాణ్యత తో కూడిన పనులు చేయండి

ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- చెరువు కట్ట పై చేపడుతున్న పనులను నాణ్యత తో కూడిన పనులు చేయాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం చెరువు కట్ట ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో గ్రీన్ కో కంపెనీ వారిచే చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపడుతున్న బోటింగ్, ల్యాండ్ స్కేపింగ్, తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల జిల్లా అయిన తర్వాత నంద్యాల పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంద్యాల జిల్లా టూరిజం శాఖ వారి ఆధ్వర్యంలో గ్రీన్ కో కంపెనీ వారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం చెరువు కట్ట ప్రాంతంలో చేపడుతున్న బోటింగ్, లాండ్ స్కెపింగ్, తదితర వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . పనులను నాణ్యతగా చేపట్టాలని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, గ్రీన్ కో కంపెనీ ప్రతినిధులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, స్థానిక వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డప్పు కళాకారుల గుర్తింపు కార్డులు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ద్వారానే ఇవ్వాలి



గోనెగండ్ల నవంబర్ 08 విభారె న్యూస్ ప్రతినిధి:- డప్పు కళాకారుల గుర్తింపు కార్డులు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ద్వారానే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం పిలుపు మేరకు కెవిపిఎస్ మండల అధ్యక్షులు. పి.మాదన్న ఆధ్వర్యంలో మంగళవారం. గంజాహల్లి గ్రామం సచివాలయం ముందు ఇప్పటివరకు డప్పు కళాకారుల గుర్తింపు కార్డులు జిల్లా లోనే సమాచార పౌర సంబంధాల అధికార ద్వారానే ఇవ్వడం జరుగుతోంది అనే ప్రస్తుతం ప్రభుత్వం విజయవాడలో ఇస్తామని ప్రకటన చేయడంద్వారా నిరక్షరాసులైన దళిత డప్పు కళాకారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం డబ్బు కళాకారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గతంలో మాదిరిగానే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ద్వారానే డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ అధికారులకు ఇవ్వడం జరిగింది.

## బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ ప్రోగ్రాం



గోనెగండ్ల నవంబర్ 08 విభారె న్యూస్ ప్రతినిధి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఃఎ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు తిప్పనూర్ గ్రామంలో "బాబు షూరిటీ – భవిష్యత్తు కీ గ్యారెంటీ" ప్రోగ్రాం మరియు ఓటర్ స్లిప్పు పంపిణీ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రేపు సైకిల్ గుర్తుకి ఓటేస్తే కుటుంబానికి చేకూర్చే లబ్ది గురించి, అలాగే దొంగ ఓట్లను జగనన్న ఎలా వినియోగించుకుంటున్నారు అనే విషయాల మీద వివరిస్తున్నా తిప్పనూర్ గ్రామ టీడీపీ బూత్ కన్వీనర్ మరియు టీడీపీ గ్రామ అద్యక్షుడు కె.రామకృష్ణ మరియు గ్రామ టీడీపీ నాయకులు

## రేపు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం.

ఎమ్మిగనూరు నవంబర్ 08 విభారె న్యూస్. 10.11.2023 తేదీ న ఎమ్మిగనూరు డిపో మేనేజర్ చే డయల్ యువర్ డి.యం. ప్రోగ్రాం నిర్వహించబడును. ఎమ్మిగనూరు డిపో పరిసర ప్రాంత ప్రజలు/ప్రయాణికుల నుండి డయల్ యువర్ డి.యం. ప్రోగ్రాం నందు ఫోన్ నెం. 9959225796 కు ఉదయం 11.00 గం.ల నుండి 12.00 గం.ల వరకు తమ యొక్క సమస్యలు/సూచనలు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

## లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ కొరకు సీయం సహాయ నిధి నుండి 10 లక్షల ఆర్థిక సాయం

### రవి చంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల ఎమ్మెల్యే

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 08- నంద్యాల పట్టణం 6వ వార్డుకు చెందిన రవి అనే వ్యక్తి లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ చేయించుకొనేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలని స్థానిక కౌన్సిలర్ పురంధర్ కుమార్ ను సంప్రదించారు , కౌన్సిలర్ ద్వార ఎమ్మెల్యేను కలవడం జరిగింది . ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వెంటనే స్పందించి సీఎంఆర్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు లెటర్ అఫ్ క్రెడిట్ 10లక్షల రూపాయలను ఆపరేషన్ కొరకు సంబంధిత స్టార్ హాస్పిటల్ కు సిఫారసు లేఖను పంపారు.



# విద్యార్థి, యువజన సంఘాల చేపట్టిన బంద్ విజయవంతం



పెద్దకడబూరు నవంబర్ 08 ( విభారే న్యూస్ )పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంటలో జెడ్పీ పాఠశాలలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఉసేనప్పకు విశాఖ ఉక్కు పరిరక్షణ, కడపలో ఉక్కు పరిశ్రమకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేస్తూ 32 మంది విద్యార్థి, యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పడినటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని అలాగే విభజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిరంతరం ఉద్యమాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి టి.థామస్ ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం. రాజు అన్నారు. ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం మొత్తం విద్యాసంస్థలను బంద్ చేపించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసి ఆదానికి అప్పగించే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం ఉందని, దానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళన ఈరోజుకి 1000 రోజులు అవుతున్న సందర్భంగా వారికి సంఘీభావంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు విద్యాసంస్థల బంద్ చేయడం జరిగిందని వారు

### విశాఖఉక్కు పరిరక్షణ కోసం, కడపలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిరంతరం పోరాడుతాం

తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ జిల్లాల్లో కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చి దానికి ముగ్గురు ముఖ్యమంత్రులు నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని వారు ఆరోపించారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం వల్ల రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపయోగంగా పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందని వారు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజనహామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బిజెపి మోసం చేసిందని వారు విమర్శించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం విద్యార్థి యువకులు ఉద్యమానికి సిద్ధం కావాలని, అన్ని విధాలుగా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చెయ్యాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజనహామీలు అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం చాలా బాధాకరమని వారు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కడపలో ఉక్కు పరిశ్రమ కోసం కృషి చేయాలని వారు తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ వినతిపత్రం అందజేసి పాఠశాలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు షేక్ అల్లాబకాష్, వలి, మహమ్మద్ ఉసేన్, హరికృష్ణ, జయకృష్ణ పాల్గొన్నారు.

# తన నర్సింగ్ హోమ్ గర్భవతులను తీసుకెళ్లనందుకు చేయని నేరాన్ని ,నాకు అంటగట్టిన డాక్టర్ శాంతి జ్యోతి



పెద్దకడబూరు నవంబర్ 08 ( విభారే న్యూస్ ) పెద్దకడబూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి జ్యోతి తన సొంత నర్సింగ్ హోమ్ కు గర్భవతులను సిజరిన్ ఆపరేషన్ నిమిత్తము తీసుకెళ్లనందుకే చేయని నేరాన్ని నా కంటగట్టి ఐదు నెలలుగా నన్ను విధులకు దూరంగా ఉంచి జీతం చేయకుండా నా బ్రతుకుతో చెలగాటమాడుతున్న పెద్దకడబూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి జ్యోతి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఆశ వర్కర్ జానికమ్మ ఆవేదన వ్యక్తంచేస్తూ డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మే నెల 27వ తేదీన నా క్లస్టర్ పరిధిలో గల ఐదు మంది గర్భవతులను స్కానింగ్ నిమిత్తము ,రక్త పరీక్షలు నిమిత్తము, ఆదోని ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగిందని అక్కడ గర్భవతులకు స్కానింగ్ పరీక్షలు జరుగుతున్న సమయంలో డాక్టర్ శాంతి జ్యోతి మేడం గారు నాకు ఫోన్ చేసి జానికమ్మ నీవు ఎక్కడ ఉన్నావు ఎవరినడిగి గర్భవతులను ఆదోని హాస్పిటల్కు తీసుకు వెళ్ళమని ఫోన్లో మందలించడంతో నేను నర్సు గారి ఆదేశాల మేరకు పరీక్షలకు తీసుకువచ్చానని సమాధానం ఇవ్వడం జరిగింది. ఇంతలోనే ఆమె నోటితో చెప్పరాని బూతులు ఫోన్లో కాన్ఫరెన్స్ కాల్లో నన్నుతిట్టగా నేను మౌనంగా ఆమె తిట్లను భరించి తిరిగి ఉదయం హాస్పిటల్ కి వెళ్లి మేడం కలవగా నీవు ఆశ ఫీల్డ్ లో కనపడితే నిన్ను పెట్రోల్ పోసి చంపుతానని, లేకపోతే హాస్పిటల్ మిద్దే పైనుంచి కింద పడిచావని నన్ను బెదిరించిందని ఆవేదన వ్యక్తం చేసింది నేను ఏ తప్పు చేశాను ఎందుకు నన్ను ఇలా తిడుతున్నారు

### నాకు న్యాయం చేయనీడి అంటున్న ఆశ వర్కర్ జానకమ్మ

మేడం అని నేను ప్రశ్నించగా ఆమె నోటి నుండి ఎలాంటి సమాధానం లేదు నాకు హాస్పిటల్ ఉంది నా నర్సింగ్ హోమ్ కు గర్భవతులను తీసుకురావాలని నీకు తెలియదా అంటూ హుకుమ్ జారీ చేస్తూ నోటికి ఇష్టం వచ్చినట్లు నన్ను బూతులు తిట్టింది దీంతో ఆమె నాపై కక్షగట్టి నేను కోడుమూరుకు వెళ్లి లింగ నిర్ధారణ పరీక్ష చేపిస్తానని నాపై నేపం వేసి నన్ను విధులకు దూరంగా ఉంచి నాకు జీతం చేయకుండా నా బ్రతుకుతో చెలగాటమాడుతూ నన్ను మానసిక వేదనకు గురి చేస్తుందని తెలిపారు . ఈ కాలంలో ఏ డాక్టర్ కూడా లింగ నిర్ధారణ పరీక్ష చేయరని అలా చేస్తే వాళ్ళని డాక్టరేట్ రద్దువుతుందని, అసలు నాకు ఏ అధికారం తో గర్భవతులు తీసుకెళ్తానని ఇంతకు ఎవరికీ అలాంటి పరీక్షలు చేయించాను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నా. తెలిసి కూడా ఇలా చేయని నేరం నా పైన అంటగట్టి నన్ను విధులకు దూరంగా ఉంచిందని ఎవరు కూడా నా మీద కంప్లేట్ చేయలేదని ఈ కంప్లైంట్స్ సైతం తానే సృష్టించి తానే మాట్లాడుతుంది తప్ప నా క్లస్టర్ ప్రజలకు నేనెప్పుడూ అందుబాటులో ఉంటూ వారు ఆరోగ్య సేవలు గర్భవతులు ఆరోగ్య సేవలు ఎప్పటికప్పుడు డాక్టర్ మేడం దృష్టికి తీసుకెళ్తున్నాను కానీ నాపై లేనిపోని ఆరోపణలు చేసి నింద మోపి నన్ను విధులకు దూరంగా ఉంచి నాకు జీతం ఇవ్వకుండా నన్ను వేధింపులకు గురి చేస్తున్న డాక్టర్ శాంతి జ్యోతి పై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారుఈ విషయంపై గ్రామస్తులు సైతం ఆమెను అదిగో ఇదిగో చేర్చుకుంటానని నాతో బలవంతంగా సైతం అపాలజీ లెటర్ రాయించుకుందని తిరిగి వీధిలోకి తీసుకోకుండా వచ్చి అడిగిన వారిపైనే పోలీస్ కేసు పెడతానని బెదిరింపులు పాల్పడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు మేడమ్ నీతి నిజాయితీ ఉంటే నేనే చేసిన తప్పులను రుజువు పరచాలని కోరారు నన్ను తొలగించినట్లు నాకు సోకజ్ నోటీస్ ఇవ్వలేదని ఇప్పటికీ నేను 16 సంవత్సరాలుగా ఆశ వర్కర్ విధి చేస్తున్నానని నేను ఎలాంటి తప్పు చేయలేదని తెలుపుకొనుచున్నానుఆశ ఉద్యోగం తప్ప నాకు ఎలాంటి జీవనాధారం లేదని ఈ విషయం గమనించి నేను నిబద్ధతతో పని చేస్తున్నాను తప్పు చేయలేదు అని విన్నవించుకొనుచున్నానుఅలాగే మీడియా నందు నాపై అసత్యమైన ఆరోపణలు చేసిన డాక్టర్ గారి పైన ఆశ వర్కర్ ఆనందం పైన జీరో ఎఫ్ .ఐ .ఆర్ .నమోదు చేయాలని విజ్ఞప్తి చేయుచున్న

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపి, కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతం..




ఎమ్మిగనూరు నవంబర్ 8 విభారె న్యూస్.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ ధర్నా.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర పి డీ ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ ,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్,పీడీఎస్ఓ తాలూకా నాయకులుసురేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులు యువజనలు 32 మంది బలిదానంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయిందని 23 వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం 4800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 54 వేల కోట్లు తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచుకొని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ విశాఖపట్నం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్టీల్ ప్లాంట్ ను ఫోక్సో అనే విదేశీ కంపెనీకి కట్టబెట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీకి అనుబంధంగా ఇనుప గనులు కేటాయించకుండా ఉక్కు ఫ్యాక్టరీలో నష్టాలతో నడవడంతో ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించడం దారుణం అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం 2022 23 సంవత్సరానికి గాను తన ఖర్చులను తగ్గించుకొని ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్ లో నేషనల్ అవార్డు సాధించిందని లాభాల బాట పట్టించిందని,అదేవిధంగా కరోనా కష్టకాలంలో ఉక్కు కర్మాగారం నుండి రాష్ట్రానికి కావలసిన ఆక్సిజన్ అందించి ఎంతోమంది ప్రజలు చనిపోకుండా కాపాడిందని ఇలాంటి ప్రభుత్వ ఆస్తిని, ప్రజల హక్కులు కాలరాయడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని అదేవిధంగా కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కడపలో ఉక్కు పరిశ్రమ రాయలసీమ ప్రాంత ప్రజలకు సంజీవనిల ఉపయోగపడుతుందని, లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధినిస్తుందని, ఇలాంటి సంజీవిని ఆయన ఉక్కు ఫ్యాక్టరీ కడపలో ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపనలకే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ,కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధిని కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రంగస్వామి,రామకృష్ణ, ఖాదర్, నరసింహారెడ్డి, వీర ప్రతాప్, సురేష్,రమేష్,రవి, దస్తగిరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణంలో జాబ్ మేళాకు విశేష స్పందన

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 08 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో బుధవారం హెరిటో లాబ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి తెలిపారు. హెరిటో ల్యాబ్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు గొల్లపల్లి సీమున్, రెహమాన్ లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు డిగ్రీ, ఎంఎస్సీ పూర్తయిన 44 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 22 మంది విద్యార్థులు జాబ్ మేళాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 13 మంది ఉన్నారన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన వారు ఈనెల 15న తమ తమ ఉద్యోగాలలో చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల చైర్మన్ విజయలక్ష్మి, నరసింహ, వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190